**ఈ చట్టంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి**

వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులువుగా అరికట్టవచ్చని ఏపీ ఆహారం, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు..

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

**కాంగ్రెస్ ఎంపీ ఫిర్యాదు...**

హెచ్‌సీఏ కార్యాలయంపై విజిలెన్స్ శాఖ మెరుపు దాడులు చేసింది. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమ టెండర్ల ఆరోపణలు రావడంతో అందుకు సంబంధించిన అన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో అక్రమాలు జరిగాయంటూ ఎంపీ ఫిర్యాదు చేశారు.

సూర్యాపేట | బుధవారం | 25-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 314 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## నేడు మధ్యప్రదేశ్లో మోడీ పర్యటన...

**• కెన్-బెత్వా నదుల లింక్ ప్రాజెక్ట్కు శంకుస్థాపన**



మధ్యప్రదేశ్,,డిసెంబర్25,(నిజం చెపుతాం) ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్లో పర్యటించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ 25న కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మధ్యప్రదేశ్లోని 10 జిల్లాల్లోని దాదాపు 44 లక్షల మందికి, ఉత్తరప్రదేశ్లోని 21 లక్షల మందికి తాగునీరు అందనుంది. దీనికి రూ. 44,605 కోట్లు ఖర్చవుతుందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. నదుల అనుసంధానానికి మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్ పేయి కలను సాకారం చేసేందుకు ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. బుధవారం మధ్యప్రదేశ్లోని ఖజురహోలో కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 103 మెగావాట్ల జలవిద్యుత్, 27 మెగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,000 గ్రామాలకు చెందిన దాదాపు 7.18 లక్షల రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సాగునీరు పుష్కలంగా అందడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు అందుతుందని వెల్లడించారు.

## పెట్టుబడులను ఒక్క సంతకంతో రద్దు చేయలేం

**• చైనా 2 వేల కిలోమీటర్ల భారత్ భూభాగాన్ని ఆక్రమించిందన్న సీఎం**


**• అదానీ పెట్టుబడులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**• మణిపూర్లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్న రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెపుతాం) **తెలంగాణలో** అదానీ పెట్టుబడుల ఒప్పందాల రద్దుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదానీ పెట్టుబడుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేమన్నారు. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను ఒక్క సంతకంతో రద్దు చేసే పరిస్థితి ఉండదన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ప్రైవేటు పెట్టుబడులు పెరిగాయని ఆరోపించారు. చైనా రెండు వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై మాట్లాడేందుకు ఎవరికీ ధైర్యం చాలడం లేదన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక భారత్ చాలా భూభాగాన్ని కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్నారు. మణిపూర్ అంశంలో భారత్ బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. భారత్ కోల్పోయిన భూమి, మణిపూర్ అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిమాణ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకు రావాలని కోరారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో యాదవరెడ్డి 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని రాశారన్నారు.

## మణిపూర్ గవర్నర్గా అజయ్ కుమార్ భల్లా



మణిపూర్,డిసెంబర్25,(నిజం చెపుతాం) మణిపూర్ గవర్నర్ మాజీ హోం సెక్రటరీ అజయ్ కుమార్ భల్లా నియమితులైనట్లు మంగళవారం అధికారిక ప్రకటన వెలువడింది. మే 2003 నుంచి రాష్ట్రాన్ని కుదిపేస్తున్న జాతి హింస నేపథ్యంలో భల్లా నియామకం జరిగింది. ఇదే విధంగా మిజోరాం గవర్నర్గా ఉన్న డాక్టర్ హరిబాబు కంభంపాటిని ఒడిశా గవర్నర్గా నియమితులయ్యారు. విజయ్ కుమార్ సింగ్(వీకే సింగ్) మిజోరాం గవర్నర్గా నియమితులయ్యారు. బీహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అరేకర్ కేరళ గవర్నర్గా కేరళ గవర్నర్గా ఉన్న ఆరిఫ్ మహ్మద్ ఖాన్ బీహార్ గవర్నర్గా నియమితులయ్యారు.

## వారు పడుతున్న ఇబ్బందిని రేవంత్ రెడ్డి, నేను గమనిస్తున్నాం

**• సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల బిల్లులను విడుదల చేయాలనుకుంటున్నామని వెల్లడి**

**• రూ.10 లక్షల లోపు ఉన్న వాటిని తొలుత విడుదల చేయాలనుకుంటున్నట్లు వెల్లడి**

**• ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెపుతాం) సర్పంచ్‌లు (మాజీ), స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను గమనిస్తున్నామని, అందుకే నిధులను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల (మాజీ) పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని భావిస్తున్నామన్నారు. అయితే ఈ నిధుల విషయంలో బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు దాదాపు రూ.1,300 కోట్ల వరకు ఉన్నాయన్నారు. ఇందులో రూ.10 లక్షల లోపు బకాయిల విలువ దాదాపు రూ.400 కోట్లుగా ఉందన్నారు. తొలుత ఈ బిల్లులను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వారి బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు.**





## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం

*హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెపుతాం) క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ..ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని. శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు.*



## చట్టం రేవంత్ రెడ్డికి చుట్టంగా మారింది

**• అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారంతా రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన గూండాలే**

**• గురుకులాల్లో విద్యార్థులు చనిపోతే స్పందించడం లేదని ఆరోపణ**

**• ఇప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావన్న హరీశ్ రావు**

హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెపుతాం) జుబ్లీహిల్స్‌లోని సినీ నటుడు అల్లు అర్జున్ నివాసంపై దాడి చేసిన వారంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన కాంగ్రెస్ గూండాలేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన వాళ్లే అల్లు అర్జున్ ఇంటి మీద దాడి చేశారన్నారు. అంతకుముందు సిద్దిపేటలో కూడా గూండాలతో తన క్యాంప్ కార్యాలయం మీద దాడి చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తిని టార్గెట్ చేసి కేసులు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, అందరూ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. అల్లు అర్జున్ కేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి చూపతున్న ఆసక్తి అన్ని వర్గాల మీద కూడా చూపించాలన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. నీ తమ్ముడి అరాచకాల వల్ల చనిపోతున్నానంటూ రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకుంటే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆరోపించారు. ఇంతవరకు సీఎం తన తమ్ముడిని అరెస్ట్ చేయలేదన్నారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలని, కానీ రేవంత్ రెడ్డికి చుట్టంగా మారిందని విమర్శించారు.



## జమ్ము కశ్మీర్ లో లోయలో పడిన వాహనం...


**• ఐదుగురు జవాన్ల మృతి**

జమ్ము కశ్మీర్, డిసెంబర్24,(నిజం చెపుతాం) జమ్ము కశ్మీర్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పూంఛ్ లో ఓ సైనిక వాహనం 150 అడుగుల లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు మృత్యువాత పడ్డారు. మరో 8 మంది సైనికులు గాయపడ్డారు. మృతి చెందిన జవాన్లు నెంబర్ 11 మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీ రెజిమెంట్ కు చెందినవారు. వీరంతా క్విక్ రియాక్షన్ టీమ్ లో సభ్యులు. సైనిక వాహనం నియంత్రణ రేఖ వెంబడి ప్రయాణిస్తుండగా, పూంఛ్ సెక్టార్లో ఈ ప్రమాదం జరిగింది. సైనికులు నీలమ్ ప్రాంతంలో ఉన్న స్థావరం నుంచి బల్నోయి ఘోరా పోస్ట్ వద్దకు వెళుతుండగా, వారు ప్రయాణిస్తున్న వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి లోయలో పడిపోయిందని స్థానిక పోలీసులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే సైన్యం, పోలీసులు సహాయచర్యలు ప్రారంభించారు.

## మొదటి విడతలో 4.50 లక్షల ఇండ్లు ఇస్తాం

**• మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెపుతాం) రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని, అయినప్పటికీ తాము నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మించి తీరుతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్ సైట్, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.



## 3 గంటలకు పైగా అల్లు అర్జున్ విచారణ...



**• అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన పోలీసులు**

**• న్యాయవాది సమక్షంలో విచారణ జరిపిన పోలీసులు**

**• సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో విచారణ**

హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెపుతాం) సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ పూర్తయింది. చిక్కడపల్లి పోలీసులు దాదాపు మూడున్నర గంటల పాటు ఆయనను విచారించారు. విచారణ తర్వాత చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. అల్లు అర్జున్ ఎవరితోనూ మాట్లాడకుండా కారు ఎక్కి వెళ్లిపోయారు. విచారణ ముగిశాక అల్లు అర్జున్ ను పోలీసులు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆయన ఇంటికి తీసుకువెళ్లారు. విచారణ కోసం ఈరోజు ఉదయం పదకొండు గంటలకు అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. న్యాయవాది అశోక్ రెడ్డి సమక్షంలో పోలీసులు అతనిపై ప్రశ్నల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఆధ్వర్యంలో అల్లు అర్జున్‌ను విచారించారు. ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్, న్యాయవాదులు విచారణలో ఉన్నారు. అల్లు అర్జున్‌ను 50 వరకు ప్రశ్నలు అడిగినట్లుగా తెలుస్తోంది. పలు ప్రశ్నలకు ఆయన మౌనం వహించారు.

### ప్రధాన నిందితుడు ఆంటోనీ అరెస్ట్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోనీయే ప్రధాన కారణమని పోలీసులు గుర్తించారు. అతనిని అరెస్ట్ చేసిన పోలీసులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం అతనిని థియేటర్ వద్దకు తీసుకు వెళ్లనున్నారు. ఈవెంట్లలో బౌన్సర్లకు ఆర్గనైజర్‌గా ఆంటోనీ వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ ఏ11 నిందితుడిగా ఉన్నారు. అతను మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు.



## హరీశ్ రావును పక్కన కూర్చోబెట్టుకొని కారు నడిపిన కేటీఆర్

**• ఇటీవల మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి మృతి**

**• పరామర్శించేందుకు ల్యాండ్ క్రూయిజర్‌లో కలిసి బయలుదేరిన నేతలు**

హైదరాబాద్,డిసెంబర్24,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఒకే కారులో ప్రయాణించారు. కేటీఆర్ డ్రైవింగ్ చేస్తుండగా హరీశ్ రావు పక్క సీటులో కూర్చున్నారు. వీరిద్దరు ల్యాండ్ క్రూయిజర్‌లో ప్రయాణించారు. నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించేందుకు వీరు ఒకే వాహనంలో కలిసి వెళ్లారు. కేటీఆర్ మొదట తన ల్యాండ్ క్రూయిజర్?లో గచ్చిబౌలిలోని హరీశ్ రావు నివాసానికి వచ్చారు

# సీఎంకు పాలన చేతకాకే గత బిఆర్ఎస్ పాలన పై ఆరోపణలు

### - మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 24,(నిజంచెప్తుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు నిర్వహించిన పత్రిక సమావేశంలో మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో రాష్ట్రం పదెండ్ల వెనుకకు నెట్టివేయబడిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న పరిపాలనలో కీలక శాఖలైన విద్యాశాఖ,హోంశాఖ కు మంత్రి లేకపోవడం రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు మన కళ్ళ ముందున్నాయని.గురుకులాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతున్న వారి తల్లిదండ్రుల ఆర్తనాదాలు,ప్రజల బాధలు ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరు ఏదైతే ఉందో దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాట్లాడారు.అదేవిధంగా 6 గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేశారని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న పథకాలు 365 రోజులు దాటిన పూర్తిస్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని.కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో మోసపోని వర్గమే లేదని రైతులను, విద్యార్థులను,దళితులను,సబ్బండ వర్గాలను ఇబ్బందుల గురిచేస్తుందాని,రైతుబంధు లేదు,దళితబందు లేకపోవడంతో గత బిఆర్ఎస్ సర్కారు పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగింపు లేకపోవడంతో నేడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి మోసపోయామనే విషయాన్ని గ్రహించి ముక్కునవేలేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు,చివరకు వృద్ధాప్యంలో చివరి రోజులు గడుపుతున్న వృద్ధులను సైతం మోసగించినది కాంగ్రెస్ పార్టీ అని పింఛన్ల పెంపు,ఎన్నికల ప్రచారం లో వచ్చే నెలలో ఫించన్ పెంచి ఇస్తామని, ఏడాదైనా దిక్కేలేదని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నతనడకన సర్వే పనులు నిర్వహిస్తున్నారని గ్రామాలల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో,ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయో అనే వివరాలను అర్హులైన వారిని గ్రామసభ ద్వారా గుర్తించాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సబ్బండ వర్గాలను హక్కును చేర్చుకొని గత దశాబ్ద కాలం పాటు పరిపాలన సాగించిన కేసీఆర్ నాయకత్వాన్నే తెలంగాణ ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అబద్ధపు ప్రచారాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలల్లో తిరిగే పరిస్థితి లేదని తెలిపారు.ఈ సమావేశంలో యువజన విభాగం మండల నాయకులు కొప్పు రామకృష్ణ,సందా శ్రీకాంత్,గుండమల్ల కిరణ్,గుండమల్ల అరరింద్,చెర్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన యువకులు...



తుర్కపల్లి, డిసెంబర్ 24(నిజం చెప్తుతాం) : మండలం లోని వెంకటాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పసుల రాజయ్య అనారోగ్యంతో మృతి చెందాగా వారి దశ దినకర్మ కార్యక్రమం కొరకు ఆరుట్ల ఉదయ్ రెడ్డి 5000 రూపాయల నగదు,25 కేజీ ల బియ్యం అందించగా, మరో యువకుడు గుంటి మహేష్ 5000 రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాగుల శ్రీనివాసు, నాయకులు కల్లూరు వెంకట నరసింహ రెడ్డి,పల్లెపాటి చంద్రాసు, నారా నాగరాజు,నారా బిక్షపతి,కందుకూరు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి 5 వ వార్షిక బ్రహ్మోత్సవల

### - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని ఆహ్వానించిన రాచకొండ రాచప్ప కమిటీ



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 24,(నిజంచెప్తుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోనిరాచకొండ లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి 5వ వార్షిక కళ్యాణోత్సవం 26 వ తేది గురువారం నాడు జరిగే కళ్యాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసిన రాచప్ప సమితి కమిటీ.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, వట్టి కోటి శేఖర్,రాజప్ప సమితి అధ్యక్షులు, బద్దుల కృష్ణ కుమార్ యాదవ్,రాజప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూరపెల్లి వెంకటేష్,కేశెట్టి దశరథ,నిమ్మల నాగేష్ తదితరులు,పాల్గొన్నారు.

## ఆలేరులో ధనుర్మాస వ్రత పూజలు



ఆలేరు డిసెంబర్ 24 (నిజం చెప్తుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ గోదా రంగనాయక స్వామి దేవాలయం లో మంగళవారం నాడు ధనుర్మాస వ్రత పూజలు చేయడం జరిగింది.ఆలయ ప్రదక్షిణ చేసి అమ్మవారి పాశురాలు చదివారు.మహిళలు దీపాఆరాధన చేసి హరే రామ హరే కృష్ణ భజన చేశారు.అనంతరం అర్చకులు స్వామివారికి,అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మంగళగిరి శేషగిరి,రాజు పంతులు భక్తులను ఆశీర్వదించారు.నెల రోజుల పాటు జరిగే పూజలకు భక్తులు అందరూ అధిక సంఖ్య లో పాల్గొనాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న బృందావన్ కాలనీ సభ్యులు



ఆలేరు డిసెంబర్ 24 (నిజం చెప్తుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బృందావన్ కాలనీ కి చెందిన వల్లాల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న ఆ కాలనీకి చెందిన బృందావన్ కమిటీ సభ్యులందరూ కలసి తమ వంతు సహకారంగా వారి కుటుంబానికి రూ.23000/- రూపాయల నగదు మరియు 50 కిలోల సన్న బియ్యం అందించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. బృందావన్ కమిటీ సభ్యులు చేసిన సహకారం మర్చిపోలేమని యాదగిరి కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఛలో హైదరాబాద్...

### - జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ డిసెంబర్ 24 (నిజం న్యూస్)పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నింటిని విడుదల చేయాలని కోరుతూ జనవరి 8న జరిగే బీసీల సమర శంఖారావం గోడ పత్రికలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిల నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి ముందుగా పేద విద్యార్థుల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని అన్నారు.ఫీజు రీఎంబర్స్ మెంట్ సాధన కోసం జనవరి 8న హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీల సమర శంఖారావంనీకి పెద్ద ఎత్తున తరలి రావాలని జాజుల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు బీసీ జేఏసీ కన్వీనర్ గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఎర్రబెల్లి దుర్గయ్య సందేనబోయేన జయమ్మ సావిత్రి దోనేటి శేఖర్ బాలాజీ అరవిందు వివేకానంద కరీం సంజన స్రవంతి వినిత మానస లక్ష్మి నాజియా సానియా సమీరా తదితరులు పాల్గొన్నారు

## రాజపేటలో దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటు కోసం కురుమ సంఘం సమావేశం





### - మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో జూకంటి ప్రవీణ్ కుమార్ కు సన్మానం

రాజపేట,డిసెంబర్24(నిజంచెప్తుతాం)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటు కోసం మంగళవారం మండల కేంద్రములోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయుడు దొడ్డి కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 27న రాజపేటలో నిర్వహించే కురుమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండు దశాబ్దాలుగా బడుగు వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్న బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ జాతీయ అవార్డు అందుకున్న నేపథ్యంలో వారిని మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం నాయకులు మీస బాలమల్లయ్య,పుప్పాల నర్సయ్య, రేగు సిద్ధులు,చీర మహిపాల్, మర్ల నాగరాజు, గవ్వల సిద్దేశ్వర్, చిన్నం బాలరాజు, బాల్ద శ్రీకాంత్, చేట్కూరి కుమార్,ఎమ్మ శ్రీను, ఎమ్మ భాస్కర్ కాకళ్ల ఉపేందర్, మాపు భాస్కర్, కాకళ్ళ శ్రీకాంత్, వస్పరి సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ హైస్కూల్లో పెరియార్ స్వామి వర్ధంతి

### - బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు



మిర్యాలగూడ డిసెంబర్ 24 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లోని నేతాజీ హై స్కూల్ లో ఈరోజు పెరియార్ స్వామి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు జ్వాల, చేగొండి మురళి యాదవ్ మాట్లాడుతూ, పెరియార్ స్వామి బడుగు, బలహీన వర్గాల కృషి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా ప్రశంసించారు.తమ ప్రసంగంలో వారు, పెరియార్ స్వామి నాస్తికత్వం, సమానత్వానికి చాటి చెప్పిన సిద్ధాంతాలను గుర్తుచేశారు. అన్ని కులాలను సమానంగా చూడాలని, ద్రవిడ సూర్యుడిగా ప్రసిద్ధి చెందిన ఆయన బహుభాషా కోవిదుడిగా పేరు పొందారని తెలిపారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బిమ్లా నాయక్, నూరి, అలివేలు, సునీత, జబీన్, కళ్యాణి, వసంత, శోభ, సైదమ్మ, సత్యం, విద్యార్థులు, సామాజికవేత్త చిమట వెంకటేశ్వర్లు యాదవ్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడంతో, పెరియార్ స్వామి ఆశయాలను ప్రోత్సహిస్తూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సందేశాన్ని అందించారు.

## బాపూజీ నగర్‌లో క్రిస్మస్ వేడుకలు






### - కేకుల పంపిణీతో ప్రజలలో ఆనందం పంచిన బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 24(నిజం న్యూస్)క్రిస్మస్ పండగ సందర్భంగా మిర్యాలగూడలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, 21వ వార్డు బాపూజీ నగర్ లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేకుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదాలు తమపై ఉంటే, తమ తపన ప్రజల సంక్షేమానికే అని వారు అన్నారు. యేసయ్య కృపతో రాబోయే 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన ప్రజాసేవకు పటిష్ఠ సంకల్పం, నిరంతర శ్రమ గురించి స్థానికులు ప్రశంసలు గుప్పించారు.ఈ సందర్భంగా క్రైస్తవ ప్రముఖులు, స్థానికులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యేసయ్య ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.

## రైతులకు అండగా ఉండండి



### - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ డిసెంబర్ 24 (నిజం న్యూస్)మిర్యాలగూడ మార్కెట్ యార్డును ఈరోజు సందర్శించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మంగళవారం సంతకు వచ్చిన రైతులతో మమేకమై మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కెట్‌లోని మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం ధాన్యం గోదాములను పరిశీలించారు.అనంతరం ఐకేపీ సెంటర్‌లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించి, తడిసిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.ఈ సందర్శనలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. రైతుల బాగోగుల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రైతులు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు తెలియజేసి, ఆయన స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు

## బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిక..



చౌటుప్పల్,డిసెంబర్ 24(నిజం చెప్తుతాం): కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నారని చౌటుప్పల మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి రామచంద్రం, గుడ్డేటి శేఖర్ యాదవ్ లు బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న పథకాలు నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న పథకాలు ఎక్కువ ప్రజలకు చేరువయ్యా అని మోడీ పాలన ప్రజలు సంతృప్తిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలు పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి పక్కిర్ శ్రీనివాస్ రెడ్డి,బూత్ అధ్యక్షులు గునుగంటి స్వామి,కార్యదర్శి జక్కలి శ్రీశైలం యాదవ్,వట్టి లింగస్వామి,పిసాటి నర్సిరెడ్డి,పగిల్ల కిరణ్ రెడ్డి,కొంతం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రఫీ భాయ్ ఆపద్బంధం నిరుపేద కుటుంబాలలో ఆనందం



మిర్యాలగూడ డిసెంబర్ 24 (నిజం న్యూస్) దామరచర్ల గ్రామంలో నిరుపేద కుటుంబాలకు సాయం అందించడానికి రఫీ భాయ్ చేసిన కార్యక్రమం ప్రజల మనసులను తాకింది. ఈ కార్యక్రమంలో వివాహ శుభకార్యక్రమాలకు బియ్యం మరియు గర్భిణీ స్త్రీల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది.50 కేజీల బియ్యం వివాహ శుభకార్యక్రమానికి అందజేయడంగర్భిణీ స్త్రీ స్కానింగ్ ఖర్చుల కోసం రూ. 3,000/- ఆర్థిక సహాయం ఈ కార్యక్రమం ద్వారా బైరం రవీందర్ గారి కుమార్తె ప్రియాంకకి వివాహం కోసం 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. అలాగే, బైరం శోభన్ గారి గర్భిణీ స్త్రీకి టిఫా స్కానింగ్ ఖర్చుల కోసం రూ. 3,000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లా ఏసు, మీసాల చంద్రశేఖర్, బైరం సత్యనారాయణ, బైరం బాలగురువు, బైరం నవీన్, రోశయ్య, సుధాకర్, శివ, లక్ష్మీనారాయణ, బుడిగ వెంకటేశ్వర్లు, సత్యం, పగిడి మహేష్, శోభన్, నాగులు, రమణ మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు బాలకృష్ణ గురుస్వామి(రిధి గోమాత)గోమాత సంరక్షణ కోసం గో మహా పాదయాత్ర

### - నేడు ఉదయం 10 గంటలకు చౌటుప్పల్ చేరుకోనున్న మహా పాదయాత్ర బృందం

చౌటుప్పల్,డిసెంబర్ 24(నిజం చెప్తుతాం): బాలకృష్ణ గురు స్వామి రిధి గోమాతతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గో మహా పాదయాత్ర చేస్తున్నారు.ఈ మహా పాదయాత్ర గురించి సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి మరియు వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి గార్లు మాట్లాడుతూ ఈరోజు ఉదయం 10:00 గంటలకు బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో గో మహాపాదయాత్ర బృందం చౌటుప్పల పురపాలక కేంద్రం లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయమునకు చేరుకుంటుందన్నారు.ఈ గో మహాపాదయాత్రను చౌటుప్పల్ ప్రాంత అయ్యప్ప భక్తులు, విద్యార్థులు,మహిళా భక్తులు,అందరూ కూడా కలిసి గో మహాపాదయాత్రకి స్వాగతం పలుకాలని కోరారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులందరూ కూడా పాల్గొని గోమాత యొక్క విశిష్టతను తెలుసుకోవడానికి ప్రయత్నం చేద్దామని,శ్రీ బాలకృష్ణ గురుస్వామి రిధి అనే గోమాతను వెంట తీసుకొని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 6900 కిలోమీటర్లు మహా పాదయాత్ర చేస్తూ వివిధ రాష్ట్రాలను దాటుతూ గత మూడు రోజుల క్రితం హైదరాబాద చేరుకోవడం జరిగిందన్నారు.భాగ్యలక్ష్మి దేవాలయంలో గోమాతకు మరియు తాను ఇరుముడి కట్టుకొని శబరి మలకు బయలుదేరారు.దీంట్లో భాగంగా చౌటుప్పల్ మీదుగా పాదయాత్ర చేస్తున్నారుగోమాత యొక్క విశిష్టతను తెలుపుతూ గోమాతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ప్రాణిగా గోమాతను ప్రకటించాలని,ఒక మహత్తర కార్యాన్ని మానవాళి ఉనికి కోసం గోమాతను కాపాడుట కోసం బాలకృష్ణ గురుస్వామి గో మహా పాదయాత్రను చేపట్టారు.కావున హిందూ బంధువులు అందరూ ఈ మహా పాదయాత్రకుచౌటుప్పల్ పట్టణ,మండల హిందు భందువులము అందరం స్వాగతం పలుకుదామని తెలిపారు.



## శ్రీ చాణిక్య పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు




కోదాడ, డిసెంబర్ 24 (నిజం చెపుతాం) కోదాడ పట్టణంలోని భవాని నగర్ లో ఉన్న చాణిక్య పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డిఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు అందరివాడు అన్నారు. సమాజ శ్రేయస్సు కోసమే ఏసుక్రీస్తు కృషి చేశాడు అని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ గాంధీ తండ్రి మృతి బాధాకరం



సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్- ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పుల్లయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం గాంధీ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపరవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు,గౌరవ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు, గంధం రాము, వాసు,పడిశాలనాగరాజు, తోళ్ల గురునాథం, ఎస్కే సుభాని. పాల్గొన్నారు

## గర్భ కోశ వ్యాదుల నివారణకే ఉచిత పశు వైద్య శిబిరాలు

### - రైకోడ్ మండల పశువైద్యులు డా పాండ్యన్

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 24(నిజం చెపుతాం )పాడి పశువుల లో ఉన్న ధీర్ఘ కాలిక వ్యాధుల నివారణకొరకే ఉచిత పశు వైద్య శిభీరాలు నిర్వహించడం జరుగుతుందని రైకోడ్ మండల పశువైద్యాధికారి డా పాండ్యన్ అన్నారు. జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో సోమవారం నాడు రైకోడ్ మండలం పామ్వాడ్ గ్రామం లో ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా అయన పాల్గొని పశువులకు గర్భస్త పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వాటికి తగిన మందులు అందజేశారు మరియు రైతులతో మాట్లాడుతూ పాడి పశువుల వచ్చే గర్భస్త సమస్యల వల్ల సకాలంలో ఎదకు రాకపోవడం చుడి కట్టక పోవడం తో రైతులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందని ఈ లాంటి శిభీరాలలో వటికి చికత్సలు చేయించు కోవాలని అన్నారు..మరియు ప్రతీ దూడకు నట్టల నివారణ మందులు తాపాలని తెలిపారు. పాడి పశువుల పోషణ. వ్యాధి నివారణ టీకాల గురుంచి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో



14 పశువులకు గర్భస్థ పరీక్షలు. 3 పశువులకు గర్భదారణ టీకాలు 10 పశువులకు సాధారణ చికత్సలు 86 పశువులకు వ్యాధి నివారణ టీకాలు 32 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి.గోపాల మిత్రలు బాబయ్య. గంప శివకుమార్. ఓస్ మైనొద్దీన్ గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## కించపరిచే వీడియోలు పోస్ట్ చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



వలిగొండ డిసెంబర్ 24 (నిజం చెపుతాం) భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిని, బీఆర్ఎస్ పార్టీని కించపరిచే విధంగా బిగ్ టీవీ ఛానల్ కి సంబంధించిన వీడియోలు పోస్ట్ చేసిన వ్యక్తి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పిర్యాదు చేశారు.

## శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నేరేడుచర్ల డిసెంబర్ 24 (నిజం చెపుతాం న్యూస్) నేరేడుచర్ల శ్రీ చైతన్య పాఠశాల యందు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య డీజీఎం సుధాకర్ ఆర్ ఐ సుజిత కోఆర్డినేటర్స్ నాగేందర్ నాగేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ పి పి టి ఇంచార్జి శైలజ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

మంచిర్యాల (నిజం చెబుతాం) డిసెంబర్ 24 మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు స్థానిక కాలేజ్ రోడ్లో గల ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో మంగళవారం నాడు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పండుగల ద్వారా సంతోషం వెల్లువిరుస్తుందని సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని సుఖసంతోషాలకు నిలయమని వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజంలో ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు విద్యార్థిని విద్యార్థులు మేరీమాత శాంత క్లాస్ షేపర్డ్ మరియు వైజ్ మెన్ వేషధారణలో ప్రదర్శనలు నిర్వహించారు ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి




మిర్యాలగూడ డిసెంబరు 24(నిజం న్యూస్ ) ప్రేమ మరియు కరుణ ద్వారా మానవాళిలో ఆనందాన్ని నింపిన ఏసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గారు తెలిపారు.నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోని క్రైస్తవ సోదరులకు ఎంసీ కోటిరెడ్డి గారు మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గారి కార్యాలయం, మిర్యాలగూడ

## 26న శ్రీ కోదండ రామాలయంలో లక్ష తులసి పూజ



నేరేడుచర్ల డిసెంబర్ 24 ( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల లో ని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా ఈనెల 26న గురువారం ఉదయం 8-00 గంటలకు లక్ష తులసి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీమంగళవారంతెలిపారు,ఆలయపూజారిమొలుగుశ్రీనివాసచార్యులఆధ్వర్యంలోపదివ ంంది వేద పండితులచే వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించే లక్ష తులసి పూజలో భక్తులు పాల్గొని తులసి దళాలు సమర్పించి శ్రీమన్నారాయణ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు,

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు ప్రకటించిన టిపిటిఎఫ్ ఉపాధ్యాయులు


TPTF
TELANGANA PROGRESSIVE TEACHERS' FEDERATION






జగిత్యాల, డిసెంబర్ 24 (నిజం చెపుతాం ).సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు,సమ్మెకు మద్దతుగా.. ఈనెల 26న హైదరాబాదు ఇందిరాపార్కు వద్ద టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేద్దాం!ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు టీ.పీ.టీ.ఎఫ్ జగిత్యాల జిల్లాశాఖ విజ్ఞప్తిముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన చొరవ తీసుకొని,సమగ్ర శిక్ష ఉద్యోగుల,ఉపాధ్యాయినిల సమస్యలను పరిష్కరించాలి. టీ.పీ.టీ.ఎఫ్ డిమాండ్!తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖలోని వివిధ కార్యాలయాల్లో వివిధ హోదాల్లో మరియు పాఠశాలల్లో( కేజీబీవీ , యు ఆర్ ఎస్ , ఎల్ బి మరియు గౌట్ ) పనిచేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 15 రోజులుగా జగిత్యాల జిల్లా కేంద్రంలో చేస్తున్న సమ్మెకు గతంలోనే సంపూర్ణ మద్దతును ప్రకటించిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, ఈరోజు సమ్మె శిబిరాన్ని సందర్శించి,సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాన్ని టి పి టి ఎఫ్ నాయకులు,సమగ్ర శిక్ష ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్ మాట్లాడుతూ.. గడిచిన 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న కారణంగా విద్యాశాఖలోని వివిధ కార్యాలయాల్లో పనులు సక్రమంగా జరగక నిలిచిపోతున్నాయని, కేజీబీవీ,యుఆర్ఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబోధన జరగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటన్నింటికీ పరిష్కారంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర ప్రతినిధులతో,మంత్రుల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఇందు కొరకు ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని,ఈరోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించామని, డిసెంబర్ 26వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద సమ్మెకు మద్దతుగా,సమస్యల పరిష్కారం కొరకు టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, ఇట్టి ధర్నాకు ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని,తద్వారా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు కొక్కుల రామచంద్రం,ఎడ్ల గోవర్ధన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వేముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్




నల్గొండ, డిసెంబరు 24(నిజం న్యూస్ ) ప్రేమ మరియు కరుణ ద్వారా మానవాళిలో ఆనందాన్ని నింపిన ఏసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు.మున్సిపల్ పరిధిలోని క్రైస్తవ సోదరులకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## మెగా రక్తదాన శిబిరం




సూర్యాపేట పెదవీడు (నిజం చెబుతాం) డిసెంబర్ 24 సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో ఈనెల 24వ తారీఖున మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం పెదవిడు గ్రామంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగింది ఈ శిబిరానికి చుట్టుపక్కల ఊర్లో మఠంపల్లి మట్టపల్లి యన్ సీ ల్ ఇతర తండాల నుండి కూడా వచ్చి రక్తదానం చేయటం జరిగింది మొత్తం సుమారుగా ఒక 72 మంది ఇందులో మహిళలు కూడా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు ఇతర నాయకులు మరియు గ్రామ యువత పాల్గొనడం జరిగింది

## చింతలపాలెం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



తిరుమలగిరి( సాగర్ )డిసెంబర్ 24 (నిజం న్యూస్ ):మండలంలోని చింతలపాలెం లో ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ స్టెఫీ, ప్రమీల ఆధ్యర్వంలో ఘనంగా క్రిస్మస్ వేడుకులు నిర్వహించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ సంధర్భంగా వేడుక కు మాజీ యువజన నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ ముఖ్యఅతిధి హాజరై ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి,ప్రభువైన యేసు క్రీస్తు గొప్ప దేవుడని కొనియాడారు. ఈ సంధర్భంగా పేద మహిళలకు, ఆశా వర్కర్స్ కు డాక్టర్, సొంత ఖర్చులతో చీరలు పంపిణీ చేశారు.అదేవిధంగా నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండల్ రెడ్డి, గణేష్ నాయక్, నాయకులు మల్లికార్జున్, ఆశా వర్కర్స్ విజయ, సంపూర్ణ, వెన్నెల, జయ,కాశీ, రాము, అంగన్ వాడీ టీచర్ జయమ్మ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే



రామన్నపేట డిసెంబర్ 24 (నిజం చెపుతాం) మండలంలోని సీనియర్ జర్నలిస్టులు గౌరవ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ గౌడ్, కోశాధికారి బత్తుల గణేష్ మరియు కమిటీ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎండీ ఇబ్రహీం, కనతాల శశిదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎండీ గౌస్, బోయపల్లి యాదయ్య, సహాయ కార్యదర్శులు మీర్జా హర్షద్ బేగ్, ముత్యాల రమేష్, సంయుక్త కార్యదర్శి మద్దెగల్ల నర్సింహ, నడిగోటి నాగేష్, కార్యవర్గ సభ్యులు ఎండీ తక్కివొద్దిన్, లవణం ఉపేందర్, ఎండీ నజీమ్, లవణం చంద్రశేఖర్, నాగటి యాదయ్య, నడిగోటి కృష్ణ, మాంద్ర సత్యం, బొడ్డు పరశరాములు, తదితరులు పాల్గొన్నారు.

## మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించిన జగదీష్ రెడ్డి ,ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి



మిర్యాలగూడ డిసెంబర్ 24 (నిజం న్యూస్) ఇటివల మర్రి జనార్దన్ రెడ్డి గారి తండ్రి మర్రి జంగిరెడ్డి గారు మరణించడంతో ఈ రోజు తిమ్మాజిపేట మండలంలోని నేరళ్ళపల్లి గ్రామంలో మర్రి జంగిరెడ్డి గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి, మర్రి జనార్దన్ రెడ్డిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా, మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి గారు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి గారు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్రకుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఒంటెద్దు నర్సింహ రెడ్డి, చింతల వెంకటేశ్వర రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మానవత్వం, నిజాయితీ చాటుకున్న బొడిగె సాయిబాబా - కీర్తి దంపతులు



మోటకొండూరు : డిసెంబర్ 24(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బొడిగె సాయిబాబా తన పుట్టిన రోజు సందర్భంగా భువనగిరిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శనానికి సాయిబాబా - కీర్తి దంపతులు వెళ్లారు. దర్శనం చేసుకొని కొబ్బరికాయ కొట్టే స్థలంలో వారు కొబ్బరికాయ కొడుతుండగా బంగారు ఉంగరం (అర్థ తులం) దొరికినది. ఉంగరం గురించి పక్కనున్న వారిని సంప్రదించగా వారు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో డయల్ వందకి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకుని ఉంగరం పోగొట్టుకున్న భక్తురాలని పోలీస్ స్టేషన్ కు పిలిచి భువనగిరి రూరల్ సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సాయిబాబా దంపతుల చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు.బాధ్యతగా మానవత్వం,నిజాయితీ చాటుకున్న సాయిబాబా కీర్తి దంపతులను సీఐ సంతోష్ కుమార్, పోలీసు సిబ్బంది,పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నరేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



చందుర్తి డిసెంబర్ 24(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం జోగపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పిల్లలు వివిధ వేషధారణలతో ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో పాఠశాల సిబ్బంది ప్రతిభ, మల్లీశ్వరి, సంధ్యారాణి, వనజ, మౌనిక, మాధవి, కవిత, శిరీష, అనిత, శ్రీలత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం పాల్గొన్న హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు

### - సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి పెట్టాలి...



నేరేడుచర్ల డిసెంబర్ 24( నిజం చెపుతాం న్యూస్):హుజూర్నగర్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు హుజూర్ నగర్ సిఐ చరమందరాజు తెలిపారు. మంగళవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో నేరేడుచర్ల,పాలకవీడు గరిడేపల్లి, ఎస్సైలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నేరాల అదుపులో విజువల్ సాక్ష్యంగా సీసీ కెమెరాలు అత్యంత కీలకమన్నారు. నేరేడుచర్ల పట్టణంలో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో తొలగించారని కొన్ని కెమెరాలు, చెడిపోయాయని పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో సమీక్ష చేసి పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీ లలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై వివరించి చైతన్య పరుస్తున్నామన్నారు. ఇందులో భాగంగా నేరేడుచర్ల మండలంలోని పెంచికల్ దిన్, కల్లూరు గ్రామాలతో పాటు పాలకవీడు మండల కేంద్రాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కు పాదం మోస్తున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరుకూడా ఖచ్చితంగా పాటించాలని లేనిచో ఇటీవల భారీగా సవరించిన పెనాలిటీలు విధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పాలకవీడు, గరిడేపల్లి ఎస్సైలు రవీందర్ నాయక్, లక్ష్మీ నరసయ్య, నరేష్ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 24 (నిజం చెపుతాం) జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కలెక్టరేట్ లో కమిషనర్ సివిల్ సప్లై చౌహాన్ ఐపీఎస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.దీనికి రాష్ట్రవ్యాప్తంగా కన్స్యూమర్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.చౌహాన్ మాట్లాడుతూ కన్స్యూమర్ యాక్ట్ 2019.సెంట్రల్ గవర్నమెంట్ బలోపేతంగా తీసుకొచ్చింది. తప్పు చేసిన వారికి జైలు శిక్ష ఉంటుంది కనుక జాగ్రత్తగా ఉండాలి.చట్టాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కన్స్యూమర్ ఫోరం వైస్ చైర్మన్ బి గోపాల్ నారాయణ గారు పాల్గొని చౌహాన్ గారితో కల్తీలు చేసిన వస్తువులపై చర్చించడం జరిగింది. ఫొటోస్ ద్వారా ఇంకా హెూటల్స్ లో ఫుడ్ విషయంలో జాగ్రత్త వహించాలి. వినియోగదారుడే చైతన్యమై ప్రశ్నించడం నేర్చుకోవాలని తెలియడం జరిగింది ఈ ప్రోగ్రాంలో కొమ్ము వెంకటేష్. ఆర్ అరవింద్ రెడ్డి. బంకల రవీందర్. ఎస్ వెంకట తిరుమల్ రావు సిహెచ్.అరుణ నాగమల్లేశ్వరరావు పాల్గొనడం జరిగింది

## వనపర్తి జిల్లా ముఖచిత్ర క్యాలెండర్ పుష్కరణ

### - అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 24 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ముఖచిత్ర క్యాలెండర్ ను విడివిడిగా ఆవిష్కరించిన ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే మెగా రెడ్డి,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మరియూ ఐక్యవేదిక నాయకులు.ఈరోజు హైదరాబాదులోని ఎంపీ ఆఫీస్ దగ్గర, ఎమ్మెల్యే ఆఫీస్ దగ్గర, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసులో వనపర్తి ముఖచిత్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఎంపీ ఎమ్మెల్యే ఈ క్యాలెండర్ బాగుందని ఇలాగే వనపర్తి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఎమ్మెల్సీ మల్లన్న క్యాలెండర్ఆవిష్కరిస్తూ ఆయన మాట్లాడుతూ చాలా గొప్ప క్యాలెండర్ ను రూపొందించిన సతీష్ యాదవ్ ను మరియు ఐక్యవేదిక సభ్యులను అభినందిస్తూ అలాగే వనపర్తి లో జరిగే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ త్వరలో వనపర్తికి వస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్,తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్. బి ఎస్ పి టౌన్ ప్రజెంట్ గంధం భరత్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, నాయకులు బొడ్డుపల్లి సతీష్ కుమార్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి పెద్ద పీట

### - రూ 46. 48 కోట్లు మంజూరు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 24 (నిజం చెపుతాం)రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి ఎంఎల్ ఏ తూడి మేఘారెడ్డి .వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఏళ్ల తరబడి అపరిష్కరణంగా ఉన్న విద్యుత్ సమస్యలు తొలగనున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి పేర్కొన్నారు.విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత శాఖ మంత్రివర్యులకు, ఉన్నత స్థాయి అధికారులకు సమర్పించుకున్న విన్నపాల ఫలితంగా నేడు 46.48 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి అన్నారు.విద్యుత్ స్తంభాల మార్పునకు, కొత్త స్తంభాల ఏర్పాటుకు,విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మంజూరు, ఉపకేంద్రల ఏర్పాటు, 33 కేవీ లైన్ ఏర్పాటు,11 కేవీ లైన్ లో షిఫ్టింగ్ తోపాటుఅనేక సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి నివేదికలు సమర్పించడంతో అందుకు సానుకూలంగా స్పందించిన సంబంధిత శాఖ మంత్రివర్యులు నిధులు మంజూరు చేస్తూ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో వనపర్తి జిల్లా పరిధిలో పరిష్కార చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి.సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సమర్పించిన అభ్యర్థనలు మేరకు ఈ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి నియోజకవర్గంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి కి వనపర్తి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు

## వినియోగదారులు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 24 (నిజం చెపుతాం) డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో వినియోగదారులకు హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చుని, అదేవిధంగా వర్చువల్ హియరింగ్ ద్వారా సకాలంలో సత్వర న్యాయం పొందవచ్చు అని చెప్పారు. ఈ సేవల విషయంలో అందరూ అవగాహన కలిగి వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం రమేష్, ఇతర అధికారులు,వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను తక్షణమే భర్తరఫ్ చేయాలి

### - టీజి జేఏసీ, ఓయూ జేఏసీ చైర్మన్ సోంపంగి అఖిల్ డిమాండు.



కోదాడ, డిసెంబర్ 24 (నిజం చెపుతాం) భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీజీ జెఏసి, ఓయూ జెఏసి చైర్మన్ సోంపంగి అఖిల్ అన్నారు.ఈ సందర్భంగా సోంపంగి అఖిల్ మాట్లాడుతూ "బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చిన దేవుడు డా.బి.ఆర్. అంబేద్కర్. మేం అంబేద్కర్ ను తలుచుకుంటే అమిత్ షా కు భయమెందుకు. డా.బి.ఆర్. అంబేద్కర్ పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగా భావిస్తున్నాం. నేడు భారత సమాజం మొత్తం కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్పదనాన్ని కీర్తిస్తుంటే ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ రాజకీయ పార్టీ బీజేపీ మాత్రం ఆయన గొప్పదనాన్ని తక్కువ చేసే కుట్రలు, ఆయన రాసిన భారత రాజ్యాంగాన్ని ఎత్తివేసే కుట్రలు, ఆయన కల్పించిన రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలు చేస్తున్నాయని, ఒక వైపు మోడీ ఛాయ్ వాలా ప్రధాన మంత్రి అయ్యాడంటే కారణం అంబేద్కర్ అంటుంటే, ఆయన మంత్రి వర్గంలోని వ్యక్తి మాత్రం అంబేద్కర్ ను అవమానించడం సిగ్గు చేటు. అమిత్ షాను మంత్రి వర్గం నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలి. పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో జి. యుగంధర్,సతీష్, వీరేష్, ప్రకాష్ నరేష్, సందీప్, రవి, కిరణ్,కొండ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ఎవర్నెస్ కార్యక్రమానికి హాజరైన అధ్యక్షుడు హమీద్



తంగళ్లపల్లి, డిసెంబర్ 24 (నిజం చెపుతాం) హైదరాబాద్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవెంట్ జాతీయ అధ్యక్షులు మహమ్మద్, హర్షద్ ఖాన్ ని తెలంగాణ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ ని హ్యూమన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో హాజరై శాలువా బొకేతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హమీద్ కోఆర్డినేటర్ వెంగని సాగర్ తదితరులు పాల్గొన్నారు

## చిన్న కొండూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



చౌటుప్పల్,డిసెంబర్ 24(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, వార్డ్ మెంబర్లను అదేవిధంగా ఎంపీటీసీ,జడ్పిటిసిలుగా తెలుగుదేశం పార్టీ నాయకులను గెలిపించుకోవాలని తెలిపారు.ఇప్పటినుంచే గ్రామాలలో గతంలో తెలుగుదేశం పార్టీ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని వారు సూచించారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు తిగుళ్ల ఐలయ్య మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మరియు సీనియర్ నాయకులు బండ్ల సత్తయ్య,నానంచర్ల పెంటయ్య,తిగుళ్ల చంద్రయ్య,పాపగాళ్ళ బుచ్చయ్య,ఈసం యాదయ్య,కోతుల గణేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు...



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 24 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలోని బి,ఆర్,ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేస్తూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ, శాంతికి మరో పేరు ఏసుక్రీస్తు అని ఆయనను పూజించువారు అందరూ శాంతియుతంగా సమాధానంగా ఉండాలని ఆయన ప్రపంచంలో ఏది కోరుకున్నాడో క్రైస్తవులందరూ పాటించాలని ఏసుక్రీస్తు తన ప్రాణాల్ని పాపులమైన మన కొరకు త్యాగం చేశాడని తెలియజేశాడు, ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలోని అన్ని చర్చిల పాస్టర్లు క్రైస్తవ పెద్దలు, పాల్గొన్నారు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు క్రిస్మస్ కేక్ కట్ చేసి హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ మేరీ మేరీ క్రిస్మస్ అని క్రైస్తవ పాస్టర్ లు, క్రిస్టియన్ లందరికి, హృదయపూర్వకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం క్రైస్తవ పాస్టర్ లందరూ ప్రార్థన చేసి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి సేవ చేసే భాగ్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి తో పాటు డాక్టర్ నిర్మల లివిస్టన్, డాక్టర్ రాఘవులు, పాస్టర్ జనార్ధన్, పాస్టర్ కృప కుమార్, పాస్టర్ ఏసన్న, పాస్టర్ శ్రీకాంత్, పాస్టర్ జోసఫ్, గంధం విజయ్ కుమార్, స్వామి దాస్, ఎర్నెస్ట్, గంధం ప్రసాద్, డి యాకోబు, కే, కేశవ్, జాన్ మార్క్, ఐజాక్, జోసఫ్, రోనాల్డ్, డి బంగ్లా రవికుమార్, మరియు టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు , పార్టీ నాయకులు, పలుస రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గులాం ఖాదర్ ఖాన్, నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం తిరుమల్, ఇమ్రాన్, స్టార్ రహీం,శాంతి రమేష్ నాయక్, సూగురు మురళి సాగర్, హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి జానంపేట శ్రీను,మాదరాపల్లి బాలరాజు చీర్ల శ్రీనివాసులు సత్యారెడ్డి యుగంధర్ రెడ్డి,గొర్ల రామచంద్రయ్య, గంధం ప్రశాంత్, నందిమల్ల రవి,ఖలీల్ పాతకోట, చన్నుముయ్య, కండియా నాయక్,శ్యామ్, విష్ణు సాగర్,కెవికె రెడ్డి,శివ ప్రసాద్ గౌడ్, డి వెంకట్ వీరపోగు మన్యం,ఏకే పాషా, ముద్దు సార్,, సిరివాటి శంకర్, ముని కుమార్, అఖిలేందర్ చిలుక సత్యం,ఆఫీస్,నయూమ్, సూర్యవంశం రామస్వామి, సి వినోద్ కుమార్,ఖాదర్ షా, గనోజ్ రవికుమార్ తదితరులు పాల్గొని క్రిస్మస్ సెలబ్రేషన్ చేశారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి...

**- మహాదేవపూర్ మండల కేంద్రంలో ని ఇంటర్ మరియు డిగ్రీ చదివే విద్యార్థులకు హాస్టల్ విద్యార్థులకు ఎస్ఎంహెచ్. హాస్టల్స్ వెంటనే ఏర్పాటు చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రికి వినతిపత్రం ఇచ్చిన విద్యార్థి నేతలు.**

మహాదేవపూర్(భూపాలపల్లి) డిసెంబర్ 24 (నిజం చెపుతాం)భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలిసి, విద్యారంగ సమస్యల పైన మాట్లాడం జరిగింది. దాంతోపాటు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా ఫీజు రియంబర్స్మెంట్ కూడా బకాయిలను వెంటనే విడుదల చేయాలని మాట్లాడడం జరిగింది. దాంతోపాటు మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్స్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మహదేవపూర్ మండలంలో ఇంటర్ మరియు డిగ్రీ చదివే విద్యార్థులకు సంబంధించి గత కొన్ని సంవత్సరాలుగా కాలేజీ హాస్టల్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు అనేకమైనటువంటి ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా మహాదేవపూర్ మండలంలో చుట్టూ ఉన్నటువంటి గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి తో మాట్లాడుతూ.. . హాస్టల్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు పై చదువుల కోసం వేరే వేరే జిల్లాలకు వెళ్లి అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీని ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకోవడానికి ఆటంకంగా మారిందని వారు వాపోయారు. కేవలం డబ్బులు ఉన్నవారు మాత్రమే సిటీలో ప్రైవేటు హాస్టల్స్ లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారని, వారు అన్నారు. దీని ద్వారా విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని, తక్షణమే మహాదేవపూర్ మండలంలో ఇంటర్ మరియు డిగ్రీ చదువుకునే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ.



భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 25 నుండి 31 వరకు సి పి యు ఎస్ ఐ పార్టీ (దళిత బహుజన శ్రామిక విముక్తి) 26వ వారోత్సవాలు ఘనంగా జరుపుకుందాం

**- దైద వెంకన్న ఇండియన్ సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

తొర్రూర్ డిసెంబర్ 24 (నిజం చెప్పుతాం)కామ్రేడ్ మారోజు వీరన్న ఈ దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ఎందుకు విప్లవం విజయవంతం కావడం లేదు అని గ్రహించి చుండూరు, కారంచేడు, వెంపేటలో దళితులపై జరిగిన దాడులకు చలించిపోయిన కామ్రేడ్ వీరన్న కమ్యూనిస్ట్ పార్టీ వర్గ పోరాటంతో పాటు కుల పోరాటం చేయకపోవడమే ఈ దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ఫెయిల్యూర్ అయింది. మారోజు వీరన్న నేత్రత్వంలో కుల వర్గ పోరాటాల ద్వారానే ఈ దేశంలో విప్లవం విజయవంతం అవుతుందని పూలే, అంబేద్కర్, ఆలోచనను మార్క్సిజం జోడించి ఈ దేశంలో అణగారిన కులాలకు రాజ్యాధికారంతో పాటు విప్లవం విజయవంతం కావాలని 1998 డిసెంబర్ 25 తారీఖున డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ మనుధర్మ శాస్త్రాన్ని దగ్ధం చేసిన రోజున %జూఖూ×% పార్టీ (దళిత బహుజన శ్రామిక విముక్తి) ఆవిర్భవించడం జరిగింది. పార్టీ ఆవిర్భవం కంటే ముందు మెరికేల్లాంటి విప్లవ వీరులను కామ్రేడ్ యదన్న, స్వరూపక్కలతో పాటు రమేషన్న, రంగన్న, గోపన్న, కంబాలన్న, నవీనన్న, అనితక్క, జ్యోతక్క, మహేష్, సూర్యమన్నాలతో పాటు 150 మంది అమరులు అగ్రకుల మనువాద బ్రాహ్మణి%శీ% రాజ్యం తూటలకు అమరులైనారు. ఆ అమరుల ఆశయాలు నెరవేర్చడం కోసం వర్గ పోరాటంతో పాటు కుల పోరాటం చేయాలనీ ఈ దేశంలో మొట్టమొదటి సారిగా కుల సంఘాలను ఏర్పాటు చేసి కులవర్గ పోరాట సిద్ధాంతానికి పునాది వేసింది కామ్రేడ్ మారోజు వీరన్న. ఈ రోజు కుల సంఘాలు నడుస్తున్నాయంటే దానికి కారణం కామ్రేడ్ మారోజు వీరన్న మాత్రమే. ఇప్పుడు ఆ సంఘాలు బూర్జవసంస్కృతిలో కొట్టుమిట్టాడుతున్నాయని ఇప్పటికైనా తెలుసుకొని కామ్రేడ్ మారోజు వీరన్న చూపినటువంటి కుల -వర్గ పోరాట సిద్ధాంతంలో దళిత బహుజన జనతా ప్రజాస్వామ్య విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని మా వాడాలో మా రాజ్యం సబ్బండా కులాలకు రాజ్యాధికారం కావాలని డిసెంబర్ 25 నుండి 31 వరకు ఊరు ఊరున




వాడ వాడన %జూఖూ×% పార్టీ (దళిత బహుజన శ్రామిక విముక్తి) వారోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిస్తున్నాం.

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





మహాదేవపూర్ (భూపాలపల్లి) డిసెంబర్ 24 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రం లో నిర్వహించిన అయ్యప్ప స్వామీ వారి మహా పడి పూజ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు. ఈ సందర్భంగా మంత్రి , అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ%®%స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ మహా పడిపూజ కార్యక్రమం లో ప్రజలు భక్తులు అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

**- మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ ఉమా భర్త యాకయ్య యాక్సిడెంట్లు ప్రమాదవశాత్తుచనిపోయాడు.**

**- వార్డ్ కౌన్సిలర్ ఉమా కుటుంబానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశాడు.**

**- లక్ష రూపాయల చెక్కును సంబంధిత కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్, పాల్వాయి రా%శీ% మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.**

**- మానవత్వంతో స్పందించి సహాయం చేసిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్.**

**- అందుకు సహకరించిన యువజన అధ్యక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డికి చైర్మన్ ప్రత్యేక అభినందనలు తెలిపాడు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24, (నిజం న్యూస్)ఇటీవల ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్అయ్యిమహబూబాబాద్ మున్సిపాలిటీ 4వ వార్డ్ గాంధీపురం వార్డ్ కౌన్సిలర్ చల్లాల ఉమా భర్త యాకయ్య మరణించిగా ఈ విషయం తెలిసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్పందించి మానవతా దృక్పథం తో పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా ఆ కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈరోజు ఆ నగదుకి సంబందించిన చెక్కును మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మానవత్వం తో స్పందించి సహాయం చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.



అందుకు సహకరించిన యువజన అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి , చిట్యాల జనార్దన్, డౌలగర్ శంకర్ , అంబాల శివకుమార్ , రంగ్య , కరుణాకర్ రెడ్డి , పిల్లి సుధాకర్, భారాస నాయకులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ. ఆర్డీవో ల కు మొక్కలు బహుకరించిన ప్రజా హృదయం..

**- హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24,( నిజం న్యూస్)క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇందిరానగర్ షారోన్ చర్చిలో సోమవారం నైటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్య అతిథి ఎంఎల్ఏ డాక్టర్ మురళి నాయక్. డిఆర్ఓ, గార్లు పాల్గొన్నారు. ఈ పండుగ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలుబహుకరించారు. రాబోయే భావితరాల కోసం నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న అన్నారు. ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే కొన్ని లక్షల మొక్కలు నాటనని దీనికి నేను పొందిన ఆనందాన్ని ఎన్ని కోట్లు ఇచ్చిన రాని తృప్తి నాకు కల్గిందని.ఈ సమాజ శ్రేయాస్ కోసం సేవా చెయ్యడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో అతిదులకు మొక్కలు ఇచ్చిన వారిలో దైద హర్షిత్.దైద హర్షిత.దైద హర్శిక.పాస్టర్ సంపత్ కుమార్. ఎంఆర్ఓ, ఆర్ ఐ.సంఘ సేవకులు పాల్గొన్నాను.

# ఫిక్స్డ్ వేతనం, పని భద్రత కోసం డిసెంబర్ 28న బస్సు జాత జయప్రదం చేయండి

**- ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పిలుపు**



తొర్రూరు డిసెంబర్ 24 (నిజం చెప్పుతాం) ఈరోజు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పిహెచ్సి నుండి ఆశా వర్కర్లు సిఐటియు లో చేరారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి మాట్లాడుతూ ఆశాల కోసం సిఐటియు నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆశాలు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని హితవు పలికారు. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, సామాజిక భద్రత కల్పిస్తూ రిటైర్ అయిన ఆశాలకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆశా బస్సు జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాత మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి 28వ తారీఖున చేరుకుంటుందని, ఆశాలందరు అధిక సంఖ్యలో జాతాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొర్రూర్ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, పెద్ద వంగర మండల కార్యదర్శి రాపోలు వీరన్న, ఆశా నాయకురాళ్లు రేణుక, అరుణ, శోభ, సంధ్య, సునిత, సమ్మక్క, శ్రీలత, ఉపేంద్ర, ఇంద్ర, సంధ్య, శ్రీలత, స్వరూప, నాగేశ్వరి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలి





**- ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంక్రిస్మస్ వేడుకలలో ప్రేమ విందు కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24,( నిజం న్యూస్).డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్, డాక్టర్, రాంచందర్ నాయక్,దంతాలపల్లి మండల కేంద్రంలోని జే సి ఎన్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలలో పాల్గొని సమాజరుగ్మతలను పారద్రోలడానికి ఏసుప్రభు చేసిన కృషికి గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని సంఘ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ వేడకులను ప్రజలుసంతోషంగాజరుపుకోవాలనిఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ , న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు,మతాలను గౌరవిస్తుందని,రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. మానవాళి ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలని కోరారు.సమాజంలో చెడును నిర్మూలించే విధంగా తమ వంతుగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు,ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు.డోర్నకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసే శక్తి ఆ ప్రభువు అందించేలా ప్రార్థించాలి.త జీవనం సాగించాలి

# బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన భూక్య జంపన్న ములుగు నియోజకవర్గ పార్టీ నాయకులు

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ కాలనీ కి చెందిన మామిడి రాజ్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా పార్టీ నాయకులు భూక్య జంపన్న వారి పార్థవా దహానికి పూలమాలవేసి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఇలా జరగడం చాలా బాధాకరం ఏది ఏమైనాప్పటికీ వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో వారి కుటుంబానికి భూక్య జంపన్న తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోయిల మహేష్ ,వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ ,విక్రమ్ యాదవ్ , ఫేకు సింగ్ , రాజు , తదితరులు హాజరయ్యారు.



# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ...

### - పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్ డిసెంబర్ 24 (నిజం చెప్పుతాం)తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు, పెద్దవంగర, తొర్రూరు పట్టణానికి వివిధ గ్రామాలకు సంబందించిన 46 మంది బాధితులకు మంజూరైన 15,13,000 రూ సీఎం సహాయనిది చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు, సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు.ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం, రాష్ట్రంలోనే



ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

## వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దళారుల ఇష్ట రాజ్యం



చెన్నారావుపేట్ రిపోర్టర్ డిసెంబర్ 24(నిజం చెపుతాము )చెన్నారావు పేట్ మండలం లో ప్రభుత్వం నిర్వహిస్తున్న వడ్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దళారులు ఇష్ట రీతిగా వ్యవరిస్తున్నారు ఒక క్వింటా వడ్లకు ఆరు కిలో ల చొప్పున దోచుకుంటున్నారు ప్రకృతి సహకిరించక పై పెచ్చు తెగులు రోగాల బారిన పడి దిగుబడి తగ్గి న రైతంగానికి ప్రభుత్వం సహకరించి క్వింటకు 500రూపాయలు బోనస్ ఇస్తున్నది కానీ స్థానిక దళారులు క్వింటాకు 6కిలో ల చొప్పున దోచు కుంటూ న్నారు కావున ప్రభుత్వం వడ్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్నా ఈ దోపిడీ ని నివారించి రైతులకు న్యాయం చేయాలి అని మాజీ ఎంపిపి బాధవత్ విజేందర్ ఎం ఆర్ ఒ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో బాధవత్ విజేందర్ బూర్గు సూరయ్య మహేష్ రైతులు పాల్గొన్నారు

## మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

తొర్రూర్ డిసెంబర్ 24 (నిజం చెప్పుతాం) ఈరోజు స్థానిక జయశంకర్ సర్కిల్ లో కొనసాగింది. డి తిరుపతి, ఎ అక్షిత్ ల పుట్టిన రోజు, గోరోజు రాంపండు రమ్యల పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో మంగళవారం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్టర్ రాజేందర్ పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికూ వారి వారి పుట్టిన రోజు, వివాహాది శుభకార్యాలు సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం, అభినందనీయం అని కొనియాడారు.



# వలస కార్మికులను ఆదుకోవాలి..!

### - వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ 24 నిజం న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో పాలు రంగాలలో పనిచేస్తున్న వలస కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని వలస కార్మిక సంఘం (సిఐటియు అనుబంధ యూనియన్) రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై వారు సర్వే చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కరోనా కాలంలో అనేకమంది కార్మికులు అనారోగ్యానికి గురై అవస్థలు పడినట్లు తెలిపారు. యాంత్రికరణ పద్ధతులు వచ్చిన తర్వాత భవన నిర్మాణ రంగంలో రోజురోజుకు పని దినాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల్ని ఆదుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న వారిని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. వలస కార్మికులు గత అనేక సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో స్థిరపడి కార్మిక రంగంలో భవన నిర్మాణ రంగంలో శ్రమను ధారపోస్తుండగా ప్రభుత్వాలు వారికి తగిన గుర్తింపును కల్పించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వలస కార్మికులను గుర్తించి వారికి ప్రత్యేకంగా గుర్తింపు



కార్డులతో పాటు, ఆదుకోవాలని కోరారు. అనేక ఏళ్ల నుండి ఇక్కడే స్థిర నివాసం ఉంటున్న కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మార్బుల్స్ యూనియన్ నాయకులు పటాన్ పాషా, బి రాంబాబు, బానోతు కాంతమ్మ, బానోతు సునీత, రమాదేవి ధరావతు లలిత బాలాజీ బానోతు చిట్టిబాబు,జె రామచంద్ర ,విజయ, తదితరులు ఉన్నారు.

## బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

మాడ్గుల డిసెంబర్ 23 (నిజం చెపుతాం): మండల పరిధి లోని ఇర్విన్ గ్రామానికి చెందిన రాజమోని మల్లయ్య 5 మేకలు సోమవారం రాత్రి చోరికి గురి కావడంతో బాధితుడు పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేసినట్టు సీఐ జగదీష్ చెప్పారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు గొర్ల,మేకల కాపరులు రాత్రి వేళలో తమ మందల వద్ద కాపలా,సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

# రాంచంద్రు సారూ.. ఇదిగో ఇసుక దందా!..

### - అక్రమ రవాణా చేయనీయమని చెబితిరి.. మరి ఇప్పుడేమంటారు
### - అప్పుడు రెడ్యా ను విమర్శించిన రాంచంద్రు.. మరి ఇప్పుడు ఆయన హస్తమే ఉన్నదా?
### - నర్సింహులపేట కేంద్రంగా రాత్రి పగలు 24 గంటల పాటు తవ్వకాలు
### - ఆకేరు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు



**నర్సింహులపేట, డిసెంబర్ 24 నిజం నిజం చెప్తాం ‘డోర్నకల్ నియోజకవర్గంలో ఎవ్వరు కూడా ఇసుక దందా, బియ్యం దందా, బెల్లం దందా, భూ దందాలు చేయవద్దు. ఈ విషయంలో పోలీసులకు, ప్రభుత్వ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఉంది. నిజనిజాలు బయటపెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోండి. దందాలు చేసేటోళ్లు ఎంత పెద్దవారైనా విడిచిపెట్టేది లేదు, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించవద్దు అని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ పలు సభలలో చెప్పిన మాటలు ఇవి. ఆయన మాట్లాడిన వీడియోను పార్టీ లోగోతో సహా సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేశారు హస్తం లీడర్లు.**

### రెడ్యా ను విమర్శించిన రాంచంద్రు.. మరి ఇప్పుడు ఆయన హస్తమే ఉన్నదా?..

ఎన్నికలకు ముందు నియోజకవర్గంలో జరిగే ఇసుక అక్రమ రవాణాకు అప్పుడున్న ఎమ్మెల్యే రెడ్యా నాయక్ నే కారణమంటూ.. ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన రాంచంద్రు నాయక్ తప్పుడు ప్రచారం చేశారు. మరి అప్పుడున్న కొందరు ఎమ్మెల్యే అనుచరులు, పార్టీ లీడర్లు ఇసుక దందా చేస్తే.. ఇప్పుడు జరుగుతున్న అక్రమ రవాణా వెనుక ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఉన్నట్లేనా.. అనే చర్చ ప్రస్తుతం డోర్నకల్ నియోజకవర్గంలో జోరుగా సాగుతున్నది. ఎలాంటి దందాలు చేయనివ్వనని చెప్పిన ఎమ్మెల్యే సారు.. మరి ఇప్పుడు నర్సింహులపేట కేంద్రంగా జరుగుతున్న అక్రమ ఇసుక దందాపై ఏమని సమాధానం చెబుతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట మండలంలోని జయపురం, కౌసల్యాదేవిపల్లి, రామన్నగూడెం, కొమ్మలవంచ, బొజ్జన్నపేట గ్రామాల్లో రాత్రి అనధికార ఇసుక ర్యాంపులు కొనసాగుతున్నాయి. అర్ధరాత్రుళ్లు, తెల్లవారుజామున సైతం ఈ వాగులో ఇసుక తవ్వకాలకు రాత్రి ఎలాంటి అనుమతుల్లేనప్పటికి ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ లూటీ చేస్తున్నారు. రాత్రీ.. పగలు అనే తేడా లేకుండా 24 గంటల పాటు ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, అవి కూడా జీరోగా కొడుతున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసిన అధికారులు, పోలీసులు చూసీచూడన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయాల నష్టం జరుగుతున్నా అధికారులు చూసీచూడ నట్లు వ్యవహరించడం వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందనే విమర్శలు సైతం వ్యక్తవుతున్నాయి. మండల పార్టీ అధ్యక్షుడు ఫోన్ చేసి వార్త రాయొద్దని భయభ్రాంతులకు గురి చేసినాడు కానీ రాత్రి పడితే చాలు మాఫియాను అడ్డుకోవడం ఏ అధికారి వల్ల కూడా కావట్లేదు నరసింహుల పేట మండలంలో సీసీ కెమెరాలు ఉన్నది కదా ఆ ట్రాక్టర్ ఎవరి అని గుర్తించలేక పోతున్నారు అధికారులు అని ప్రజలు విమర్శిస్తున్నారు

## అమీత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి



### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..

మాడ్గుల డిసెంబర్ 23 (నిజం చెపుతాం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే వాక్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గంలోని మాడ్గుల, ఆమనగల్,కడ్తాల్ తలకొండపల్లి,కల్వకుర్తి మండలాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కలెక్టర్ నారాయణ రెడ్డి కి మెమోరాండం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి,సుదిని కొండల్ రెడ్డి,సూదిని శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కు అందజేత

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి...

మాడ్గుల డిసెంబర్ 23 నిజం చెపుతాం): మండల పరిధిలోని కోల్కులపల్లి గ్రామానికి చెందిన శవ్వ సోమేశ్ అనారోగ్యంతో బాధపడుతు కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన 24 వేల రూపాయల చెక్కును



అమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి బాదిత కుటుంబ సభ్యులకు మంగళవారం కొల్కులపల్లిలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కొలుకులపల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య, చంద్రయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు జేనిగల దుర్గాప్రసాద్ యాదవ్,మహేష్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం లంగర్ హౌస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక...



గండిపేట్, డిసెంబర్ 24 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం మంగళవారం ఉదయం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు బాబురావు, మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్తా తెలిపారు. నూతన అధ్యక్షుడిగా విప్పు మాతూర్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డీశెట్టి కృష్ణమూర్తి, కోశాధికారిగా వేముల రాములు, పి ఆర్ ఓ గా భీమిశెట్టి దశరథం, కౌకుంట్ల ప్రవీణ్ కుమార్ ఎన్నికైనట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని తెలిపారు. అంతేకాకుండా సంఘంలోని ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్న వాళ్లను అండగా ఉంటామని, సంఘంలోని ప్రతి ఒక్కమెంబర్ కి ఐడి కార్డు ఇస్తామని వారు పేర్కొన్నారు. కొమురెల్లి సుధాకర్, దేసు వెంకటేశ్వర్లు, మల్లిపెద్ది రాములయ్య, మేడ సత్యనారాయణ, కౌకుట్ల వినయ్ కుమార్ తో పాటు సభ్యులు ఉన్నారు.

## మియాపూర్ అంబేద్కర్ నగర్ లో నాగరాజు జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, డిసెంబర్ 24( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి మండలం హాఫిజ్ పేట్ డివిజన్ మియాపూర్ అంబేద్కర్ నగర్ కాలని లో మల్లని నాగరాజు జన్మదిన వేడుకలను బంధువులు శ్రేయోభిలాషులు మిత్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమం లో బాలింగ్ గౌతమ్ గౌడ్, ధత్రినాధ్ గౌడ్, గంగారం సంగారెడ్డి, శేఖర్ గౌడ్, బావ శ్రీనివాస్, జీవరత్నం, వందన్ శ్రీను నరసింహ,ప్రభాకర్, శ్రీనివాస్, వందన్ రాజు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్



ఫౌండేషన్ టీం తల్లాడ డిసెంబర్ 24 (నిజం చెప్తాం) ఈరోజు కల్లూరు మండలం లోకవారం నార్త్ బీట్ మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉపేంద్రయును మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ యనిమల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న ఏసు అదే విధంగా నార్త్ బీట్ పరిశీలన చేస్తూ మొక్కలు పెంపకంలో ఏ మందులు వాడుతున్నారు ఏ ఎరువులు వాడుతున్నారు రోజుకి ఎన్నిసార్లు వాటర్ పడుతున్నారు వర్కర్లు ఎంతమంది పనిచేస్తున్నారు పనిచేసే వర్కర్లకు ప్రతినెల శాలరీ వస్తుందా అని అడిగి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా మొక్కల పెంపకం వల్ల అవి తిరిగి పెద్దవెయ్యి వృక్షాలుగా అయినప్పుడు ఆ వృక్షాల నుండి మంచి వాతావరణ వస్తుంది వృక్షాలు వల్ల ఆక్సిజని వస్తువు కార్బన్డయాక్సైడ్ తీసుకుంటూ వృక్షాలు వల్ల మన వేసుకునే టాబ్లెట్స్ మరియు పండ్లు పేపరు రకరకాల ఉపయోగాలు ఉన్నాయి అందుచేత వృక్షాలను పెంచడం అడవిని కాపాడటం మన బాధ్యతగా చూసుకోవాలని చెప్పడం జరిగింది ఈ యొక్క అవగాహన సదస్సులో సూర్య నాయక్ రాములమ్మ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# 13 లక్షల జిహెచ్ఎంసి నిధులు మట్టి పాలు...

**- కోర్టు తీర్పు... అయితే మాకేంటి... రోడ్డేసిన అధికారులు...**

**- రోడ్డుపై వాహనాలు వెళ్లకుండా భారీ కేడ్లను ఏర్పాటు చేసిన అధికారులు...**

గండిపేట్, డిసెంబర్ 24 (నిజం చెపుతాం): రాజుల పైసా... రాళ్లపాలు... అన్న చందంగా తయారయింది, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల పనితీరు... ఓ నాయకుని ఒత్తిడి వల్ల... ఏకంగా కోర్టు తీర్పు నే తుంగలో తొక్కి కోర్టు దిక్కరణ కు పాల్పడిన అధికారుల బాగోతం ఇది. సాక్ష్యాత్తు కోర్టు రోడ్డు వేయొద్దని చెప్పినా పట్టించుకోకుండా మెహిదీపట్నం సర్కిల్ ఇంజినీరింగ్ అధికారుల పనితీరు...పూర్తి వివరాలలోకి వెళితే... సర్కిల్-12 పరిధిలోని ఓల్డ్ మల్లెపల్లి చౌరస్తా వద్ద రోడ్డు పనులు చేపట్టటానికి 13 లక్షలతో టెండర్ లు పిలిచారు. అయితే రోడ్డు వేసే స్థలం వివాదం జరుగుతోంది. ఆ స్థలం మాదే అంటూ ప్రైవేటు స్థలంలో రోడ్డు వేయటం ఏంటని ఓ వ్యక్తి కోర్టుకు వెళ్ళారు. కోర్టు అక్టోబర్ 19 వ తేదీ వరకు రోడ్డు వేయొద్దని తీర్పు చెప్పింది. అయినా ఇంజినీరింగ్ అధికారులు కోర్టు తీర్పుని తుంగలో తొక్కేశారు. మెం ఎంటి కోర్టు తీర్పుని పాటించటం ఏంటి ...అంటూ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ 19 వ తేదీకి రెండు మూడు రోజుల ముందే రాత్రికి రాత్రి రోడ్డు వేసేశారు. ఇప్పుడు లక్షల రూపాయలతో వేసిన రోడ్డు నిరుపయోగంగా మారింది. వివాదంలో వున్న స్థలంలో రోడ్డు వేయటం ఏంటి...కోర్టు తీర్పు ని పాటించటం లేదంటూ అధికారులపై కొందరు కోర్టుకు వెళ్ళారు. ఇక రోడ్డు వేసిన స్థలం వాడుకలోకి రాకుండా ఇంకా రోడ్డుని ఎవరు వినియోగించుకోకుండా అధికారులే బారికేడ్లు ఏర్పాటు చేశారు. రెండు నెలలుగా రోడ్డు వేసినా ఉపయోగం లేదు. ఆ రోడ్డు వేసిన స్థలం పబ్లిక్ కు చెందుతుందా, ప్రైవేట్ వ్యక్తుల దా అన్న విషయం కోర్టు తేల్చాల్సి







వుంది. అయినా అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి కమీషన్ లకు కక్కుర్తి పడి పదమూడు లక్షల రూపాయలు మట్టిలో పోశారు. కోర్టు తీర్పు అధికారుల కు అనుకూలంగా రాక పోతే రోడ్డు కోసం ఖర్చు చేసిన పదమూడు లక్షలు ఎవరి దగ్గర వసూళ్ళు చేయాలి...అన్నది తేలాలి...

**అసలు టెక్నికల్ సాంక్షన్ వుందా... అధికారుల మధ్య సమన్వయం కొరవడిన వైనం... రోడ్డు విషయంలో ..**

కోర్టు దిక్కరణ కింద కేసులేదుర్కొంటున్న అధికారులు ఎవరికి వారు తప్పించుకోవటానికి నానా తంటాలు పడుతున్నారు. ఇంజినీరింగ్ సెక్షన్ లోనే అధికారులు విరుద్ద వాదనలు వినిపిస్తున్నారు. ఇంజినీరింగ్ సెక్షన్ ఇఇ లాల్ సింగ్ పదమూడు లక్షలతో రోడ్డు వేశామని తెలిపారు. అయితే కోర్టు ఆర్డర్ మాకు తెలియదని రోడ్డు వేసిన తర్వాత ఆర్డర్ అందిందని చెబుతుండగా, మరో అధికారి డిఇ మాత్రం అసలు రోడ్డు ఎమర్జెన్సీ కింద వేశామని, మున్సిపల్ నిధులతో చేస్తున్నట్టు ఏ ఆధారం లేదంటూ మీడియా తో మాట్లాడటం మరో వింత. ఎమర్జెన్సీ కింద ఇన్ని లక్షల పనులు చేస్తారా... ఈ రోడ్డు కు మున్సిపల్ నిధులను ఉపయోగించరా...అలాంటప్పుడు అక్కడ అధికారులకేం పని. టెక్నికల్ సాంక్షన్ లేదా అని ప్రశ్నిస్తే ఆ ఏరియా డిఇ గా విధులు నిర్వహిస్తూ ఆ విషయం తనకు తెలియదంటూ చెప్పటం ఏంటి. ఓ అధికారి 13 లక్షల రోడ్డు వర్క్ అని చెబుతుంటే మరో అధికారి అసలు మున్సిపల్ నిధులతో రోడ్డు వేయలేదంటూనే ఎమర్జెన్సీ కింద రోడ్డు వేశామనటంలో మతలబేమిటో ఉన్నతాధికారులు నిగ్గు తేల్చాల్సి వుంది.

## సింగరేణి సివిల్ రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికుల రక్షణ చర్యలు భేష్...



**- రక్షణ చర్యలను ప్రశంసించిన కొండాపురం హ్యాండ్ లోడింగ్ ప్లాంట్ డీజీఎం మదన్ నాయక్.**

భద్రాచలం డిసెంబర్ 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సింగరేణికాలరీస్ మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్పీ నుండి తో గూడెం రైల్వే స్టేషన్ వరకు సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న వంటి రైల్వే లైన్ పై నిర్వహణ మరియు రక్షణ చర్యలకు సంబంధించి కాంట్రాక్ట్ కార్మికుల పనితీరు బేసిక్ గా ఉందని ఆయన కాంట్రాక్ట్ కార్మికులకు కితాబిచ్చారు మంగళవారం నాడు ఆయన సింగరేణి 55 వ రక్షణ పక్షోత్వాల సందర్భంగా రైల్వే ట్రాక్ లైన్ సందర్శించాడు గత నెల రోజులుగా లైన్ పై కార్మికులు చేస్తున్న పనిని గమనించి వారిలో రక్షణతో కూడుకున్న విధివిధానాలను గుర్తించి 32 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ గ్యాంగ్ మెన్స్ కే గురుమూర్తి జి నాగేశ్వరరావుకు బెస్ట్ వర్కర్స్ అవార్డు జ్ఞాపికని రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు అందజేశారు ఈ సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులు ప్రోత్సహిస్తున్న జిఎం దుర్గం రామచందర్ కి సివిల్ ఏజీఎం ధనసరి వెంకటేశ్వర్లు కి కె సి ఎస్ పి డి జి ఎం మదన్ నాయక్ కి ఇంజనీర్ సందీప్ కి సివిల్ సూపర్వైజర్లకు ధన్యవాదాలు తెలిపారు వారు అందిస్తున్న స్ఫూర్తి తోటి మరింత కృషితో పని చేయుటకు కృషి చేస్తామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో రైల్వే ట్రాక్ మేట్ ఏ మంగీలాల్, లైన్ మెన్ జి శ్రీనివాస్, గ్యాంగ్ మెన్స్ కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, యు శివరామకృష్ణ, వి శంకర్ నాయక్ ఐ గోపి, కే నాగరాజు ఎం వెంకటేశ్వర్లు, కే శ్రీను, వై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్**

**- డిసెంబర్ 27,28 లలో జరిగే టోకెన్ సమ్మె నోటీసు ని కార్యదర్శి శ్రీనివాసరావు కి అందజేసిన సిఐటియు.**

భద్రాచలం డిసెంబర్ 24 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంఎంతోకాలంగా పంచాయతీకార్మికులుఎదుర్కొంటున్నసమస్యల పరిష్కారం కొరకు కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి ఉద్యమానికి సిద్ధం కావాలి అని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్.పిలుపునిచ్చారు.మంగళవారంసిఐటి,భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27 28 తేదీలలో నిర్వహించనున్న టోకెన్ సమ్మె నోటీసుని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కి అందించారు. ఈ సందర్భంగా ఎ.జె.రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. అనేక సార్లుసమస్యలనుపరిష్కరించాలని పదే పదే వినతి పత్రాలు ఇచ్చినా,దశల వారీగా ఆందోళనలు చేసినా ప్రభుత్వ పెద్దలు స్పందించలేదనిఆరోపించారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో లో కార్మికులకు 18 వేల రూపాయలుఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని,మల్టి పర్పస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి విస్మరిచారని ద్వియపట్టారు. ఎన్నికల ముందు



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకై ఈ నెల 17 వ తేదీన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించగా,ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి,వెంటనే అనుమతిని రద్దు చేసారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు లు చేశారని,గృహ నిర్బంధం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ కార్మికులు ఐక్యంగా ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం ఎదిరించి వేలాది మంది కార్మికులతో చలోహైద్రాబాద్ కార్యక్రమంవిజయవంతంచేశామని గుర్తు చేశారు.ఇన్ని ఉద్యమాలు చేసినప్రభుత్వంస్పందించకపోవడంతో ఈ నెల 27,28 తేదీలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె కు రాష్ట్ర వ్యాప్తంగాజేఏసీపిలుపునిచ్చారని అన్నారు.టోకెన్ సమ్మె తోనైనా ప్రభుత్వం స్పందించాలని,లేని యెడల జనవరి 5 వ తేదీ తర్వాత నిరవధిక సమ్మె కి దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకుటోకెన్ సమ్మె నోటీసు ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కి అందజేశారు.ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ కన్వీనర్ యం.బీ నర్సారెడ్డి,ఉపాధ్యక్షులు బండారు శరత్ బాబు,గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కాపుల రవి,చెన్నకేశవలు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం....



తల్లాడ డిసెంబర్ 21 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ నందు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ డిఏ అగ్రికల్చర్ ఆఫీసర్ని మర్యాదపూర్వకంగా తెలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ తేల్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ మంచు కిరణ్ కుమార్ అదేవిధంగా ఈరోజు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ తో పది నిమిషాలు మాట్లాడటం జరిగింది 2013 సుప్రీంకోర్టు ఆదేశాల మేర ప్రతి గవర్నమెంట్ ఆఫీసుల్లో ఇంటర్నల్ కమిటీ వేయాలని చెప్పగా వెంటనే స్పందించి ఇంటర్నల్ కమిటీ పాము చేసిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ కి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు అదేవిధంగా ఈ యొక్క కమిటీ వేయటం వల్ల ప్రతి ఆఫీసులలో చట్టాలపై హక్కులపై అవేర్నెస్ మీటింగ్లు పెట్టొచ్చు ప్రజలకు చట్టాల గురించి తెలియజేసే విధంగా కలిగిస్తున్నందుకు గవర్నమెంట్ వారు గుర్తించి ఈ యొక్క కమిటీలో మాకు అవకాశం ఇచ్చినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తూ మీ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి....

**- అంబులెన్స్, నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన.. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు..**

**- తాటిగూడెం గ్రామపంచాయతీ సమీక్షా సమావేశం..**

**- 20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ..**

**- అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి..**

కరకగూడెం, డిసెంబర్ 24 ( నిజం చెపుతాం): సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం కరకగూడెం మండలంలో పర్యటించారు. మండల ప్రత్యేక అధికారి దినేష్, ఎంపీడీవో దేవ వరకుమార్, తహసిల్దార్ నాగప్రసాద్, ప్రభుత్వ వైద్యాధికారి కారం మధు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఘన స్వాగతం పలికారు.ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన 108 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి వైద్యశాలలో సమస్యలను అడగగా వైద్యాధికారి కారా మధు, కరెంటు, ప్రహరీ గోడ, సిబ్బంది అది నాకు డాక్టర్ కేటాయింపు సమస్యలను కరెంటు ఏఈ నరేందర్ రెడ్డితో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రహరీ గోడకు ఎస్టిమేషన్ వేసి పంపించాలని పంచాయతీరాజ్ ఏఈ ని ఆదేశించారు. డీఎంహెచ్వో భాస్కర్ నాయక్ నియోజకవర్గంలో వైద్యశాలలో ఖాళీల వివరాలు తమకు తెలియజేయాలని ఆయన కోరారు. వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహతో మాట్లాడి మంజూరు చేయిస్తానని తెలిపారు. అనంతరం తాటి గూడెం గ్రామపంచాయతీ లో నూతనంగా నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో దేవ వర కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సీఎంఆర్ చెక్కులు 20 మంది లబ్ధిదారులకు ఆరు లక్షల 50 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్, రైతుల ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి కింటాక్ 500 రూపాయలు బోనస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా 10 లక్షలు వరకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు పథకాలను అమలు చేశామని,అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో





పింఛను, అర్హులైన వారికి కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం పథకాల అమలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు కారు కూతలు కోస్తున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన భారతి ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే అధికారులు పూర్తి చేస్తున్నారని సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దినేష్ కుమార్, ఎంపీడీవో దేవ వర కుమార్, తహసిల్దార్ నాగ ప్రసాద్, ఎంఈఓ గడ్డం మంజుల, త్రిగుణ, ఏఈలు ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఏ ఈ ఓ అనిల్, విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు, పోలే బోయిన శ్రీవాణి, తోలేం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,





భాగంగా అర్హులైన ప్రతి మహిళలకు నెలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం, వృద్ధులకి 4000 రూపాయలు నెలవారి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజప్రతినిధులు, యువజన నాయకులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా పార్టీకి కొండా కౌశిక్ రాజీనామా



చర్ల,డిసెంబర్ 24(నిజం న్యూస్) సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా పార్టీకి కొండా కౌశిక్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఇందులో బాగంగా మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజీనామాకు ప్రధాన కారణమన్నారు.పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు సైతం ప్రకటించారు. ఏ మాత్రం పనిలో లేనటువంటి వారికి ప్రాధాన్యత ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు.ఆత్మగౌరవం దెబ్బతిన్నచోట ఒక్క క్షణము కూడా ఉండవలసిన అవసరం లేదన్నారు.ఇన్నాళ్లు తనకు సహకరించిన ప్రజలకు మరియు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలి

**- డబల్ బెడ్ రూమ్ కేటాయింపులపై హైకోర్టులో పూనెం ప్రదీప్ కుమార్ ఫిర్యాదు.**
**- నిబంధనలు పాటించలేదన్న హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి.**
**- సోమవారం ముగిసిన వాదనలు.**
**- ఇష్టం వచ్చిన కేటాయింపులు చెల్లవు.**
**- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి.**

భద్రాచలం డిసెంబర్ 24 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులపై సోమవారం ఉదయం హైకోర్టులో వాదనలు జరిగాయి.ప్రముఖ సీనియర్ హైకోర్టు న్యాయవాది పివి కృష్ణమాచారి తన వాదనలు వినిపించారు.గతంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరిగిందని,ఆ లిస్టును కాదని మళ్లీ కొత్తగా లిస్టు తయారుచేసి గ్రామసభ నిర్వహించకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇది చట్ట విరుద్ధమని,దీనివలన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.వాదనలు విన్న న్యాయమూర్తి డబుల్ బెడ్ రూమ్ పథకంలో లబ్ధిదారులను పిసా చట్టం ప్రకారం గ్రామ సభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలని అందులో రిట్ పిటిషనర్లకు కూడా అవకాశంకల్పించాలనిప్రభుత్వాధికారులు జిల్లా కలెక్టర్,తహాసిల్దార్, గ్రామపంచాయతీ అధికారులకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం పట్టణంలో రెండవ విడతగా ప్రభుత్వం 250 ఇండ్లు కేటాయించగా 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం ఏర్పాటుచేసింది. అందుకుగాను2023వసంవత్సరంలోలబ్ధిదారులనుండి దరఖాస్తులు స్వీకరించి భద్రాచలం తహాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పలుమార్లు విచారణ చేసి 150 మంది లబ్ధిదారులను ఫైనల్ లిస్ట్ తయారుచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారికి నివేదించడం జరిగింది. తహాసిల్దార్ భద్రాచలం ప్రొసీడింగ్స్ ఆర్.సి.ఎన్.ఓ.సి/124/2023.05-06-2023 ను అమలు చేయ కపోవడం ద్వారా తమకు అన్యాయం జరిగిందంటూ రిట్ పిటిషనర్స్ పూనెం ప్రదీప్ కుమార్, బచ్చల మల్లేశ్వరరావు, పాతులూరి కవిత, పసుపులేటి చాముండేశ్వరి, సున్నం మంజుల ఇంకా 145 మంది లబ్ధిదారులను కలిపి ఎంపిక చేసినప్పటికీ వారికి ఇండ్లు కేటాయించకుండా సుమారు సంవత్సరనర రోజుల నుండి ఎప్పటికప్పుడు మీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మీకు ఇస్తామని చెబుతూ రాజకీయ ఒత్తిడిల వలన మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వలేదు. రాజకీయ స్వార్థంతో మరల కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి రహస్యంగా వారికి ఇండ్లను అప్పజెప్పే పనిలో అధికారులు ప్రయత్నిస్తుండగా సదరు రిట్ పిటిషన్ దారులు పూనెం ప్రదీప్ కుమార్ ఇతరులు హైకోర్టును ఆశ్రయించి డబ్ల్యూ.పి.ఎన్.ఓ. 35983/2024 ను దాఖలు చేయగా తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి బెంచ్ ముందు విచారణకు రావడం జరిగింది. న్యాయమూర్తి పిటిషనర్ల వాదనతో పాటు ప్రభుత్వ తరపు గవర్నమెంట్ ప్లీడర్ (జిపి రెవిన్యూ) వాదనలు విని మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మరో కారణంతో గ్రామ సభ నిర్వహించకుండా మరల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, పిసా గ్రామ సభ నిర్వహించి గ్రామసభ మెజార్టీ తీర్మానం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని, చట్ట పరిధిలో చేయాల్సిన పనిని ఇష్టం వచ్చినట్లు చేయడం కుదరదని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది మాట్లాడుతూ (జిపి రెవెన్యూ) గోదావరి వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలపగా దానికి న్యాయమూర్తి స్పందిస్తూ గత సంవత్సరం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇప్పటికిప్పుడు వీరికి ఎలా ఇస్తారని ఆయన అన్నారు. దానికి దీనికి సంబంధం లేదని తెలిపారు. పిటిషనర్లు తమ అభ్యర్థనను గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు సమర్పించాలని, పిటిషనర్ల అభ్యర్థనను పరిగణలోనికి తీసుకొని పరిశీలించి మూడు నెలల లోపు తగిన కేటాయింపులు చేయాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు హైకోర్టు న్యాయవాది పీవీ కృష్ణమాచారి తెలిపారు.





## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే



భద్రాచలం డిసెంబర్ 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామం చెందిన లకావత్ వెంకటేశ్వర్లు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ తండ్రిగారైన లకావత్ తార్య,గత కొన్ని రోజుల నుండి మంచానికే పరిమితమై అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్నారని విషయన్ని తెలుసుకొని భద్రాచలంశాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,మరియు వారి సతీమణి ప్రవీణ, కుటుంబ సమేతంగా వారి స్వగ్రామ్ అయినటువంటి అంజనాపురంలో పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించినారు.ఈ కార్యక్రమంలో లకావత్ వెంకటేశ్వర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోమన్ క్యాథలిక్ చర్చ్ శంకుస్థాపన మహోత్సవం

బోనకల్. డిసెంబర్ 24. నిజం చెపుతాం: బోనకల్ మండలం పరిధిలో లక్ష్మీపురం గ్రామంలోని రోమన్ క్యాథలిక్ చర్చ్ వారు నిర్మించే శంకుస్థాపన లో, ముందుగా గ్రామములో ఉన్న కార్మెల్ మాత పుణ్యక్షేత్రంలో కార్మిల్ మాత కు పూలమాలవేసి, అనంతరం ఏర్పాటు చేసిన స్థలంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఖమ్మం పీఠాధిపతులు మహా ఘన సగిలి ప్రకాష్, బిషప్ తండ్రిచే అత్యంత భక్తి శ్రద్దలతో ప్రార్థనలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. బిషప్ తండ్రి మాట్లాడుతూ, నా మందిరము సకల జాతులకు ప్రార్ధన మందిరముగా ఉంటుందని యేసు పలికిన మాటలను గుర్తు చేస్తూ, ప్రతి క్రైస్తవులు భక్తిశ్రద్ధలతోనే ప్రేమ అనురాగాలతోనే ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ ఉన్నదానిలోని పేదలకు పంచాలని ఈ క్రిస్మస్ పండుగ ప్రతి క్రైస్తవునికి కొత్త జీవితాన్ని వెలుగును నింపాలని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో విచారణ గురువులు మలమటి ఏసురత్నం. బిషప్ సెక్రెటరీ టి, విజయ్. గురువులు, కన్య స్త్రీలు. గ్రామ పెద్దలు, కిలారు వెంకటేశ్వరరావు, రామకోటయ్య, పత్తి రాధాకృష్ణ, రమేష్, కిలారు మల్లికార్జున రావు, బిపి నాయక్, మర్రి రామారావు, ఇరుగు దేవస్వామి, ఇరుగు రాజు, కృష్ణ.నాగరాజు, రమేష్, శివకృష్ణ, కిరణ్, శాంతయ్య, ఏసు, సీతారాములు, శ్రీను, సంఘ పెద్దలు, క్రైస్తవ సోదరి, సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు





## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో30 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో సుమారు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామస్తులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి. నాయకులు కో- కన్వీనర్ కుంట లక్ష్మణ్, ముద్దంగుల కృష్ణ, స్థానిక నాయకులుమాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ మత్స్య శాఖ డైరెక్టర్ చిడెం నాగేశ్వరరావు ఉప సర్పంచ్ ఎస్.కె పెంట్ మియా జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారుల హక్కులను కాపాడాలి...

**- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.**

భద్రాచలం డిసెంబర్ 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జాతీయ వినియోగదారులదినోత్సవంసందర్భంగాపౌరసరఫరాలశాఖఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరంలో జాతీయవినియోగదారులదినోత్సవాన్నిమంగళవారంఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు కాపాడటానికి 1986వ సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని అన్నారు.ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కుల ను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యల ను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌర సరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా లీగల్ మెట్రాల జీ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, మరియు వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్జ్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ మరియు తెలంగాణ




కన్స్యూమర్ ఫోరం కొత్తగూడెం సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గుదూరు, ఉప్పుమిల్లి రైతులకు నీటి కొరత లేకుండా చూస్తాం...

**- రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట**
**- రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్.**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాజులూరు )డిసెంబర్ 24:చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జి.. నిజం న్యూస్..రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండల పరిధిలోని దుగ్గుదూరు, ఉప్పుమిల్లి గ్రామాల రైతులకు సాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం మంత్రి సుభాష్ ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులతో కలిసి పలు పంట కాలువలు, డ్రైన్ లను పరిశీలించారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు ఎలాంటి నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దుగ్గుదూరు ఛానల్, కుయ్యేరు ఈస్ట్ సైడ్ ఉన్న మూడువేల ఎకరాల్లో సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీటి కొరత వస్తున్న నేపథ్యంలో సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి సుభాష్ సూచించారు. అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. అన్నదాతలను ఆదుకునేందుకు, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (%ూూూ×ణజ%) అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రబీ సీజన్లో మినహా ఖరీఫ్ సీజన్లో సాగునీటికి ఎలాంటి కొరత లేదని మంత్రి సుభాష్ కు ఇరిగేషన్ అధికారులు వివరించారు. మంత్రి సుభాష్ వెంట ఇరిగేషన్ ఈఈ వి వి రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.రమేష్ బాబు, ఏఈ ఇనకోటి సుజాత, కూటమి నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఉన్నత విద్య అవకాసాలకి రుణాలు మంజూరు చేయాలి

**- సైబర్ క్రైమ్ పై అవగాహనా**
**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల ప్రతినిధి అల్లూరిసీతారామరాజు జిల్లాపాడేరు డిసెంబర్ 24: జిల్లాలో ఉన్నత విద్య అవకాసాలును విద్యార్థులు ఉపోయగించుకునే విధంగా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలి మంగళవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిని జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో డిసిసి చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా రుణాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించి అవసరమైన వారికీ విద్యా రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ క్రైమ్ పై ప్రజలోలో అవగాహనా కలిపించదానికి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని బ్యాంకర్స్ కి సూచించారు. రవి పంట పై కొత్త రుణాలు మంజూరు చేయాలనీ తెలిపారు. వ్యవసాయ అనుసంధానమైన సంస్థలకు రుణాలు మంజూరు చేయాలనీ తెలిపారు. పేదల జీవన ప్రమాణాల మెరుగుకు బ్యాంకులు సహకారం అందించాలని సూచించారు. పంటలు నష్టపోయిన రైతులకు, కొత్త రైతులను గుర్తించి బ్యాంకులు రుణాలు అందించడానికి ముందుకు రావాలని బ్యాంకర్లను కోరారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు రుణాలపై రైతులకు పూర్తీ స్థాయి అవగాహన కల్పించాలని, అంతర్ పంటలకు రెండు రుణాలు ఇచ్చే అవకాశాన్ని వారికి తెలియజేయాలని సూచిస్తూ, వరితో పాటు కాఫీ, మిరియాలకు కూడా రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పశుక్రాంతి పథకం క్రింద, పాలు ఇచ్చే పశువులు, పిగ్గరి, చేపల బోటులకు రుణాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఇజిపి ( ప్రై మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీం ) పిఎంఎఫ్ఎంఇ (ప్రైమ్ మినిస్టర్స్ ఫార్మలిసాషన్ అఫ్ మైక్రో ఫుడ్ ప్రొసీసిగి ఎంటర్ప్రిసెస్ ) పథకాల కింద రుణాలు మంజూరు చేయాలన్నారు. మహిళలను లక్షాదికారులుగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లక్ పతి దీది పథకం కింద రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్లో మొదటి త్రైమాసికానికి 46 శాతం రుణాలు మంజూరు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ టర్మ్, ఇతర రుణాలు ఆశించిన స్థాయిలో లేనందున వాటిని తదుపరి త్రై మాసానికి విస్తృత పరచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎల్డిఎం మాతునాయుడు, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ పి. నరేష్ , ఎస్బిఐ చీఫ్ మేనేజర్ టి.కిషోర్ కుమార్, ఎపిజివిబి చీఫ్ మేనేజర్, ఆర్ బి ఐ లీడ్ జిల్లా అధికారి సిహెచ్. నవీన్ కుమార్, బ్యాంక్ కంట్రోలర్స్, డిసిసి కమిటీ సభ్యులైన వ్యవసాయ, ఉద్యాన, పశుస0వర్ధక, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు ఎస్బీఎస్ నంద్, పి. రమేష్ కుమార్ రావు, నరసింహారావు, అప్పారావు, పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.వి. రమణా రావు,డి ఆర్ డి ఎ పిడి వి.మురళి, పాడేరు, రంపచోడవర0, చింతూరు ఐటిడిఎ ల ప్రాజెక్ట్ అధికారులు వారి వారి కార్యాలయాల నుండి, హైదరాబాద్ నుండి ఆర్ బి ఐ అధికారి గిరిధర్ తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

